ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్ : నాగేంద్ర   పేజీలు : 4   సంపుటి : 1   - సంచిక 212   ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ   ఆదివారం 10- 11 - 2024   వెల-2

# రాష్ట్ర పర్యాటక రంగంలో అద్భుత ఆవిష్కరణ

# సీ ప్లేన్




రాష్ట్ర చరిత్రలో తొలిసారి సీ ప్లేన్ పర్యాటకాన్ని ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

మార్చి నుంచి పర్యాటకులకు సీప్లేన్ అందుబాటులోకి తెస్తాం.

పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హోదా ఇచ్చాం.

శ్రీశైలం మాస్టర్ ప్లాన్ కొరకు మంత్రుల మాస్టర్ తో కమిటీ.

శ్రీశైలం ప్రెస్ మీట్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

శ్రీశైలం, నవంబర్ 09, రిపబ్లిక్ న్యూస్

## శ్రీశైలం లో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు



## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా



నంద్యాల క్రైం, నవంబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ – శ్రీశైలం మధ్య సీ ప్లేన్ సర్వీస్ ప్రయోగాత్మకంగా ప్రారంభించిన సందర్భంగా శనివారం నంద్యాల జిల్లా శ్రీశైలంనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి పాతాళగంగ బోటింగ్ ప్రదేశం వద్ద జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా స్వాగతం పలికారు.



## అర్చకులు, వేదపండితులకే ఉద్యోగ, ఉపాధి కల్పించాలని సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి

శ్రీశైలం, నవంబర్ 9, రిపబ్లిక్ న్యూస్

రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత రెండవ ఆధ్యాత్మిక ఆలయంగా విరాజిల్లుతూ, ప్రముఖ శైవక్షేత్రంగా, అష్టాదశ పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీశైలం దేవస్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేద పండితులను మాత్రమే కొనసాగించి, తెలంగాణ, తమిళనాడు, కోస్తాంధ్ర అర్చకులు, వేద పండితులను బదిలీ చేయాలని, ఆ ఖాళీ స్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితుల తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి లకు శనివారం శ్రీశైలంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందించారు.

-మిగతా 4లో

## కొత్తూరు టెంపుల్ కు బయుదేరిన అన్నదాన రథం



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . రిపబ్లిక్ న్యూస్ కొత్తూరు సుబ్బారాయుడు ఆలయం లో కార్తీక మాసం సందర్భంగా రొండో ఆదివారం అన్న ప్రసాద పంపిణీ చేయడానికి నంద్యాల పట్టణం లోని ఎన్జిఓ కాలనీ వాసులు శనివారం సాయంత్రం ప్రత్యేక వాహనం లో బయలు దేరారు.కొత్తూరు లో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం వరకూ దాదాపు 2వేల మందికి ఉచిత ప్రసాద వితరణ జరుగుతుంది అని నిర్వాహకులు తెలిపారు..కొత్తూరు ఆలయ ఈఓ రామకృష్ణ,ప్రధాన పూజారి నారాయణ స్వామి సహకారంతో నాలుగేళ్లు ఈవేడుకను జరిపామని ఈప్పటికి 8వేలమంది కి ఉచిత ప్రసాద వితరణ జరేగివుంటుందని ఈప్పుడు మరో 2వేల మందికి ఉచిత ప్రసాద వితరణ జరిగే అవకాశం ఉందని దాతలు శంకర రెడ్డి,గోవింద రెడ్డి,చింత కుంట రవి, బోయల కుంట నారాయణ రెడ్డి, పొన్నపురం సుబ్బయ్య, నాగేష్ తదితరులు తెలిపారు.



## గుర్తుతెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి



బేతంచెర్ల నవంబర్ 9 రిపబ్లిక్ న్యూస్ మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామం వద్ద గల సుంకులమ్మ గుడి సమీపపాన శనివారం గుర్తుతెలియని వాహనం ఢీకొని సుగాలి రమేష్ నాయక్ (25 సం. లు ) అనే వ్యక్తి మృతి

చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు పాణ్యం మండలం తమ్మ రాజు పల్లెకు చెందిన రమేష్ నాయక్ నూతన ద్విచక్ర వాహనాన్ని తీసుకొని, శ్రీ మద్దిలేటి స్వామి క్షేత్రంలో పూజలు నిర్వహించుకుని, తిరిగి తమ రాజు పల్లెకు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో రమేశ్ నాయక్ అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య దేవి భాయ్ ఒక కూతురు ఉన్నారు. సంఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సారా బట్టిలపై దాడులు

### బట్టిని ధ్వంసం చేస్తున్న సిఐ సురేష్ కుమార్ రెడ్డి,



ఆత్మకూరు నవంబర్ 9 రిపబ్లిక్ న్యూస్ నాటు సారా తయారీ బట్టీలపై దాడులు నిర్వహించి బట్టీలను సారా తయారీకి సిద్ధంగా ఉన్న సారాబట్టిని ధ్వంసం చేసినట్లు సీఐ సురేష్ కుమార్ రెడ్డి తెలిపారు, సీఐ వివరాల మేరకు రాబడిన సమాచారం మేరకు మండలంలోని నల్ల కాలువగ్రామ సమీపంలో నల్లమల్ల అడవి ప్రాంతంలో సిబ్బందితో కలిసి దాడులు చేయడం జరిగిందన్నారు, ఈ దాడుల్లో సారా తయారు సిద్ధం చేసిన బట్టిని, సారా తయారీకి సిద్ధంగా ఉన్న 5, డ్రమ్ములలోని 750, లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశామని తెలిపారు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు, సారా తయారుచేసిన రవాణా చేసిన విక్రయించిన చట్ట రిత్యా నేరమని జీవనోపాధిగా కాకుండా సమాజంలో గౌరవంగా ఉండే వృత్తిని ఎన్నుకోవాలని అన్నారు, సారా అమ్మడం వల్ల ఉన్న ఊరిలో చుట్టుపక్కల ప్రాంతంలో మీ పాటు మీ కుటుంబం చిన్నచూపుకు గురవుతుందని అన్నారు, సమాజంలో గౌరవంగా బతికి తమ గ్రామాలను బాగు చేసుకోవాలని సారాకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే పోలీసులకు తెలియజేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు, ఈ దాడులలో సిఐతో పాటు సిబ్బంది శ్రీనివాసులు, బాలకృష్ణ, అమీర్, తదితరులు పాల్గొన్నారు,

## కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి కి ఘన నివాళి.

నందికొట్కూరు నవంబర్ 9 రిపబ్లిక్ న్యూస్ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40 వర్ధంతి సందర్భంగా శనివారం నందికొట్కూరు పట్టణంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి మజీద్ మియా, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆది ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే సాయుధ పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేసిన మహోన్నతమైన కమ్యూనిస్టు నేత కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి అని వారు కొనియాడారు. ప్రజా ఉద్యమాలు చేస్తూ, దేశ విప్లవ రాజకీయాలను శాసించిన మొదటి తరం కమ్యూనిస్టు యోధుడిగా ఆయన చేసిన ఉద్యమాలు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో ఐ ఎఫ్ టు యు డివిజన్ అధ్యక్షుడు మౌలాలి, సహాయ కార్యదర్శిసామేలు, పి ఓ డబ్ల్యు నాయకురాలు చురిబి, లక్ష్మీదేవి, పి డి ఎస్ యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మహబూబ్ బాషా, గణేష్, సహాయ కార్యదర్శి జగదీష్, సువర్ణ, చిన్నారి, వెంకటమ్మ, శ్యామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర పర్యాటక రంగంలో అద్భుత ఆవిష్కరణ "సీ ప్లేన్"

రాష్ట్ర పర్యాటక రంగ చరిత్రలో "సీ ప్లేన్" ప్రవేశపెట్టడం అద్భుతమైన ఆవిష్కరణ అని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శనివారం శ్రీశైలం పాతాళగంగ రోప్ వే ఎంట్రీ పాయింట్ వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... శ్రీశైలం ఇదోక దివ్య క్షేత్రం. పరమశివుని 12 జ్యోతిర్లింగాలలో శ్రీశైలం ఒకటి. ఈరోజు ఒక ముఖ్యమైన సీప్లేన్ కార్యక్రమం ఇక్కడ ప్రారంభించడం జరిగింది. ఇది చాలా అదృష్టంగా భావిస్తున్నా. ఇదొక వినూత్నమైన కార్యక్రమం. ప్రకాశం బ్యారేజ్ నుంచి శ్రీశైలం వరకు సీప్లేన్లో ప్రయాణం చేయడం అద్భుతంగా ఉంది. శ్రీశైలం దక్షిణ భారతదేశంలో ఈ ప్రముఖ దేవాలయాన్ని దక్షిణకాశీగా పిలుస్తారు. మల్లికార్జునస్వామి భ్రమరాంబదేవి స్వయంభువులుగా కొలువై ఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం విశ్వాసం. ఇక్కడ దర్శనం చేసుకుని ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి వస్తుంది. పరమ పవిత్రమైన విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో సీ ప్లేన్ ప్రారంభమై... మరొక దివ్య క్షేత్రం శ్రీశైలంలో దిగడం అదృష్టంగా భావిస్తున్నాం. ఒక మంచి ప్రదేశం ఒక అద్భుతమైన దృశ్యాలు చూస్తూ 40 నిమిషాల్లో విజయవాడ నుండి శ్రీశైలం చేరుకున్నాం. హెలికాప్టర్లు విమానాల్లో తిరిగిన దానికన్నా నాకు ఇది ఒక కొత్త అనుభూతి.

శ్రీశైలం పుణ్యక్షేత్రం దర్శించుకునేందుకు.. సాధారణ రోజుల్లో ఒక 25 వేల మంది వస్తున్నారు. వీకెండ్స్ లో అయితే 70 వేల వరకు, ముఖ్యమైన రోజులలో 1.50 లక్షల మంది సందర్శకులు వస్తున్నారు. ఇక్కడ పర్యటకానికి చక్కటి వనరులున్నాయి. ట్రాఫిక్ జాము, రోడ్లు సరిగా లేని పరిస్థితి, రెండు మూడు రోజులు ఉండడానికి వసతి ఇబ్బందులు ఉన్న పరిస్థితి. వీటిని అధిగమించి ఒక దివ్య క్షేత్రంలో ఒక అనుకూలమైన ప్రదేశం ఇది. పర్యాటక రంగాన్ని ప్రమోట్ చేయాలి. తుమ్మల బైలు టైగర్ సఫారీ తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. శ్రీశైలం అడవి ప్రాంతం వన్యప్రాణుల అభయారణ్యంలో ఉంది. ఇక్కడ పులులు, చిరుతపులులు ఇతర అడవి జంతువులు చాలా ఉన్నాయి. పర్యాటకులకు ఆసక్తి కలిగిస్తాయి. శ్రీశైలం డ్యాం నిండినప్పుడు నీరు వదిలితే పర్యాటక విహార యాత్రలో ఇదొక ఆహ్లాదకరమైన సన్నివేశం. దట్టమైన అడవుల మధ్యలో ఉన్న ఇష్టకామేశ్వరి అమ్మవారిని దర్శిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇక్కడ అక్కమహాదేవి గుహలు, చెంచుమహాలక్ష్మి గుడి, మ్యూజియం, సాక్షి గణపతి గుడి, శివాజీ గుడి లాంటి ఎన్నో క్షేత్రాలు కలిపి శ్రీశైలంలో పర్యాటకం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయి. ఇలాంటి వాతావరణం మరెక్కడా దొరకదు. తిరుమల, శ్రీశైలం లాంటి పుణ్యక్షేత్రాలు ప్రశాంత వాతావరణంలో ప్రకృతి ఒడిలో జీవిత కాలాన్ని మరింత పెంపొందిస్తాయి. 2014-15 లో రూ. 47 కోట్లతో ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా, పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని ముందుకు వెళ్లాం. రథాలు తిరగడానికి రోడ్లు వెడల్పు చేసాం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేశాం. రోప్ వే తీసుకొచ్చాం. కానీ గత ఐదు సంవత్సరాలు అభివృద్ధి సాగలేదు. దోర్నాలలో నాగార్జునసాగర్ శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఉంది. అక్కడ జంగిల్ హోం కాటేజ్ లు అడ్వెంచర్ కార్యక్రమాలు ఎడ్యుకేషన్ నేచర్ పార్క్, కిడ్స్ పార్క్, మినీ జిమ్, ఆర్చరీ లాంటి అనేకమైన కార్యక్రమాలు ఉన్నాయి. ప్రకృతి పరంగా అనేక కార్యక్రమాలు చేయడానికి అనుకూలమైన ప్రదేశం ఇది. తుమ్మలబైలు నల్లమల జంగిల్ సఫారీ. తుమ్మలబయలు, రోళ్లమడుగు లోని జంగిల్, టైగర్ సఫారీ లాంటి నిర్మాణాలు శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మరింత పర్యాటక, అధ్యాత్మిక శోభను అందిస్తామన్నారు.

నల్లమల అభయరణ్యంలో ప్రకృతి ఒడిలో, వన్యప్రాణులను సంరక్షించుకుంటూ.. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తాం. శ్రీశైలంలో మాస్టర్ ప్లాన్ రూపకల్పనకు కమిటీ ఏర్పాటు చేస్తాం. మంత్రులు పవన్, ఆనం, దుర్గేశ్, జనార్ధన్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేస్తాం. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, అటవీ, దేవాదాయ శాఖ సలహాలు తీసుకుని వీలైనంత త్వరగా నివేదిక తెప్పించుకొని ముందుకెళ్తాం. శ్రీశైలాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం. సున్నిపెంట ప్రాంతాన్ని కూడా మంచి నివాస యోగ్యమైన ప్రాంతంగా, ఎడ్యుకేషన్ హబ్ గా.. అభివృద్ధి చేస్తాం. శ్రీశైలం తోపాటు.. 13వ శతాబ్దం నాటి గ్రాండ్ కెనాన్ ఆఫ్ ఇండియాగా ప్రపంచ ప్రసిద్ధి ప్రాంతం అయిన గండికోటను.. మరింత అభివృద్ధి చేస్తాం. ద్రావిడ ఇండో ఇస్లామిక్ పర్షియన్ వాస్తు కలలకు మారుపేరు అయిన గండికోటలో.. సాహస కార్యక్రమాలకు మంచి అవకాశాలు ఉన్నాయి. కేంద్ర పర్యాటక శాఖ సహకారంతో.. గండికోట పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. గండికోట ప్రపంచంలోనే టాప్ 10 లో ఉంది. గండికోటను అభివృద్ధి చేస్తే సుందర పర్యాటక ప్రాంతంగా మారుతుంది. గండికోటలో కూడా సీప్లేన్ కార్యకలాపాలు ఉండేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అమరావతి-శ్రీశైలం వరకు ఇవాళ సీప్లేన్ ట్రయల్ రన్ జరిగింది.. మార్చి నుంచి కార్యకలాపాలు కొనసాగిస్తాం. కేంద్ర సహకారంతో సీప్లేన్ కార్యకలాపాలు విస్తృతం చేస్తాం. పర్యాటక రంగానికి ఇండస్ట్రీ స్టేటస్ ఇచ్చాం. గండికోట, శ్రీశైలం, లంబసింగి, ఋషికొండ, కాకినాడ, తిరుపతి.. ఇవన్నింటినీ కూడా కలుపుతూ టూరిజంను అభివృద్ధి చేయగలిగితే.. రాష్ట్రాన్ని టూరిజం పరంగా.. ప్రపంచానికే ఒక డెస్టినేషన్ గా తయారు చేయవచ్చు. రాబోయే రోజుల్లో పర్యాటకం కోసం మనం వేరే ప్రాంతాలకు పోవడం కాకుండా.. వేరే ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. రాష్ట్రాన్ని ఒక టూరిజం డెస్టినేషన్ గా తయారు చేస్తాం.

నా జీవితంలో నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా.. బాధ్యతలు చేపట్టడం జరిగింది. మొన్నటి వరకు రాష్ట్రలో జరిగిన పాలన కారణంగా రాష్ట్రంలో అన్ని శాఖలు, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. మొత్తంగా విధ్వంసం జరిగింది. బ్రాండ్ ఏపీ ఇమేజ్ దెబ్బతింది. రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేశారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ప్రజలు గెలవాలని ఆశించాం. ప్రజలు గెలిచారు. మన ప్రభుత్వం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పునర్నిర్మాణం ప్రారంభం అయింది. అభివృద్ధి సంక్షేమం ఎన్డీఏ ప్రభుత్వానికి రెండు కళ్ళు. ఒకవైపు గతంలో జరిగిన నష్టాన్ని.. పూడుస్తూనే అభివృద్ధి దిశగా అడుగులేస్తున్నాం. అభివృద్ధి చేస్తే సంపద వస్తుంది. సంపద సృష్టితో సంక్షేమం అమలు అవుతుంది. ప్రజలు ఇచ్చిన ఆక్సిజన్ తో.. వెంటిలేటర్ లపై నుండి కొలుకున్నాం.

ప్రస్తుతం రాష్ట్రములోని అన్ని రిజర్వాయర్లు 93 శాతం నీటిని నింపుకొని పుష్కలంగా ఉన్నాయి. నదుల అనుసంధానంతో రాష్ట్రంలో అన్ని రకాల వనరులను అభివృద్ధి చేయవచ్చు. పెన్నా గోదావరి వంశధార కలపాలని కృషి చేస్తున్నాం. పోలవరంలో 990 కోట్లతో మరల పార్లర్గా డయాఫ్రమ్ వాల్ కడుతున్నాం. రాయలసీమకు గోదావరి నీరు వస్తే పెద్ద మార్పు అవుతుంది. త్వరలోనే శుభవార్త చెబుతా. రాయలసీమకు ఉన్న వనరులు ఎక్కడా లేవు. సోలార్, విండ్, జల విద్యుత్ అభివృద్ధికి అవకాశం. కొప్పర్తి ఓర్వకల్లు పారిశ్రామిక వాడలతోపాటు డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. తద్వారా ప్రపంచానికే డ్రోన్ వినియోగము, పైలట్స్ ఇక్కడే తయారవుతారు. రాయలసీమలో ఇండస్ట్రీ పరంగా అన్ని రకాల వనరులున్నాయి. అందుకు తగ్గట్టు నీటి అవసరాలు కూడా ఉన్నాయి. నీటి అవసరాలను తీర్చేందుకు తగిన ప్రణాళికలను రూపొందిస్తున్నాం. ప్రాధాన్యత క్రమంలో ప్రణాళికా ప్రకారం రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. 1995 సీఎం అంటే.. ఎలా ఉంటాడో ఇపుడు చూపిస్తాం.


### రాజకీయ ముసుగులో ఉన్న రౌడీలను వదలిపెట్టం. ఖబడ్దార్..

కొన్ని దుష్టశక్తులు.. వారి రాజకీయ స్వలాభం కోసం సోషల్ మీడియాను ఇష్టానుసారం వాడుతున్నారు. అలాంటి వారిని వదిలి పెట్టం. ఐదేళ్లుగా అభివృద్ధి ఆగిపోయింది. ఏపీ బ్రాండ్ ను దెబ్బతీశారు. ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చారు. మర్యాదగా ఉంటే మర్యాదగా ఉంటాం. వైసీపీ నేతల కుటుంబ సభ్యుల మీద పోస్టులు పెట్టినా వదలం. ఆడబిడ్డల జోలికి వస్తే ఊరుకునేది లేదు. రౌడీయిజం చేస్తే సహించేది లేదు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినంగా వ్యవహరిస్తాం. జగన్ కు తల్లి, చెల్లి అంటే గౌరవం లేదు. మాకు సభ్యత, సంస్కారం ఉన్నాయి. మృగాలను ఎలా నిలువరించాలో మాకు తెలుసు. నా దగ్గర రౌడీలు, గూండాలు ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే చర్యలు. రౌడీలు, ఆంబోతులను కట్టడి చేస్తాం. వ్యక్తిత్వ హననానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. మా ప్రభుత్వం లా అండ్ ఆర్డర్ ను ప్రభుత్వం పక్కాగా నిర్వహిస్తోంది. తప్పును తప్పుగా చూస్తాం, తప్పు చేసిన వాణ్ణి ఊరికే వదలమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో... కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరుచరితారెడ్డి, జయ నాగేశ్వర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం లో శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు







## ఏలూరు జిల్లాలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు.. పవన్ కల్యాణ్ సీరియస్





ఏలూరు జిల్లా: ద్వారకాతిరుమల మండలం ఐఎస్ జగన్నాధపురంలో అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు జరిపినట్లు అధికారులు నిర్ధారించారు. ఈనెల 1వ తేదీన ద్వారకా తిరుమల మండలం ఐ యస్ జగన్నాధపురంలో దీపం 2 కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కొండ దిగువున గ్రావెల్ తవ్వకాలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. తవ్వకాలపై విచారణ చేసి తనకు రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం కదిలింది.

20.95 ఎకరాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా రెడ్ గ్రావెల్ తవ్వకాలు జరిగినట్లు అధికారులు నిర్ధారణ చేశారు. సుమారు 6 లక్షల క్యూబిక్ మీటర్లు అక్రమంగా రెడ్ గ్రావెల్ తవ్వకాలు జరిగినట్లు గుర్తించారు. ఒకచోట పర్మిషన్ తీసుకుని మరొకచోట తవ్వినట్టు గుర్తించారు. బాధ్యులైన రెవెన్యూ , మైనింగ్ అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నారు.తవ్వకాలు జరిపిన బెకెమ్ ఇన్‌ఫ్రా సంస్థకు కూడా నోటీసులు పంపించారు. భారీ తవ్వకాల కారణంగా కొండపై పచ్చదనం దెబ్బతిన్నట్లు గుర్తించారు. విచారణ చేసి అటవీ శాఖ అధికారులు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం అక్రమ తవ్వకాలు జరిగిన కొండ పక్కన మరో కొండపై జోరుగా గ్రావెల్ తవ్వకాలు సాగుతున్నాయి. వీటిపై కూడా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఆగని అక్రమార్కుల దందా**

ఏపీలో ప్రభుత్వం మారి నెలలు గడుస్తున్నప్పటికీ సహజ వనరుల దోపిడీ యథావిధిగానే కొనసాగుతోంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అక్రమార్కుల దందా మాత్రం ఆగడంలేదు. ఎవరు అధికారంలో ఉంటే.. వారితో సన్నిహితంగా ఉంటూ ప్రభుత్వ భూములు, కొండవాలు ప్రాంతాల్లో మట్టి, గ్రావెల్ తవ్వకాలు యథేచ్ఛగా సాగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు, లేఅవుట్‌లలో మెరక పనులకు గ్రావెల్, మట్టి తరలించి భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.



# కూటమి ప్రభుత్వం నామినేటేడ్ పదవుల రెండో జాబితా

1. అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( మైనార్టీ అఫైర్స్ ) క్యాబినెట్ ర్యాంక్ - మహమ్మద్ షరీఫ్ ( నర్సాపురం-టిడిపి )
2. అడ్వైజర్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ( స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ ) క్యాబినెట్ ర్యాంక్ - చాగంటి కోటేశ్వర్ రావు
3. ఏపీ శెట్టి బలిజ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కూడిపూడి సత్తిబాబు ( రాజమండ్రి - టిడిపి)
4. ఏపీ గవర వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - మాల సురేంద్ర ( అనకాపల్లి - టిడిపి )
5. ఏపీ కళింగ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - రోనంకి కృష్ణం నాయుడు ( నరసన్నపేట - టిడిపి )
6. ఏపీ కొప్పుల వెలమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్- పీవీజీ కుమార్ ( మాడుగుల - టిడిపి )
7. ఏపీ కురుబ - కురుమ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - దేవేంద్రప్ప ( ఆదోని - టిడిపి )
8. ఏపీ నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ఆర్ సదాశివ ( తిరుపతి - టిడిపి )
9. ఏపీ రజక వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సావిత్రి ( అడ్వొకేట్ - బీజేపీ )
10. ఏపీ తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - పాలవలస యశస్వి ( శ్రీకాకుళం - జనసేన )
11. ఏపీ వాల్మీకి - బోయ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కపట్రాల సుశీలమ్మ ( బోజమ్మ ) ( ఆలూరు - టిడిపి )
12. ఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కొర్పొరేషన్ లిమిటెడ్ - సి ఆర్ రాజన్ ( చంద్రగిరి -టిడిపి)
13. ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - నరసింహ యాదవ్ ( తిరుపతి - టిడిపి )
14. ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన)
15. ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వీరంకి వెంకట గురుమూర్తి ( పామర్రు - టిడిపి )
16. ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ - గండి బాబ్జి ( పెందుర్తి - టిడిపి)
17. ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి రెంటిచింతల - ( మాచర్ల - టిడిపి)
18. ఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు - నీలాయపాలెం విజయకుమార్ (తిరుపతి - టిడిపి )
19. ఏపీ స్టేట్ ఫైబర్ నెట్ లిమిటెడ్ - జీవి రెడ్డి ( మార్కాపురం - టిడిపి )
20 . ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ - మన్నవ మోహన్ కృష్ణ ( గుంటూరు వెస్ట్ టిడిపి )
21. ఏపీ కల్చరల్ కమిషన్ - తేజస్వి పొడపాటి ( ఒంగోలు - టిడిపి)
22. ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి ( కోవూరు - టిడిపి )
23. ఏపీ ఫారెస్ట్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - సుజయ్ కృష్ణ రంగారావు ( బొబ్బిలి - టిడిపి )
24. ఏపీ గ్రంధాలయ పరిషద్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ( నరసరావుపేట - టిడిపి )
25. ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - దేగల ప్రభాకర్ ( గుంటూరు ఈస్ట్ - టిడిపి )
26. ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ( కేకే చౌదరి - కోడూరు - టిడిపి )
27. ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన )
28. ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - ప్రగడ నాగేశ్వర రావు ( యలమంచిలి - టిడిపి )
29. ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డి ( ఒంగోలు - టిడిపి )
30. ఏపీ స్టేట్ ఆక్వా కల్చర్ డెవెలప్మెంట్ అథారిటీ - ఆనం వెంకట రమణా రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి )
31. ఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ - రఘురామ రాజు గొట్టిముక్కల ( విజయవాడ సెంట్రల్ - టిడిపి )
32. ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ - సావల దేవదత్ (తిరువూరు - టిడిపి )
33. ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ - రావి వెంకటేశ్వర రావు ( గుడివాడ - టిడిపి )
34. ఏపీ ఉమెన్స్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ - కావాలి గ్రీష్మ ( రాజాం - టిడిపి )
35. ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ ( దోన్ను దొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ )
36. ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ( చీరాల - టిడిపి )
37 . ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృష్ణ ( పామర్రు - టిడిపి )
38. ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్ ( విశాఖపట్నం సౌత్ - టిడిపి )
39. స్వచ్ఛ్ ఆంధ్రప్రదేశ్ మిషన్ - కొమ్మారెడ్డి పట్టాభి రామ్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి )
40 . అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలాడ ( అమలాపురం - టిడిపి )
41. అనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - టిసి . వరుణ్ - అనంతపూర్ - జనసేన )
42. అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి ( కోడూరు - టిడిపి )
43. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు ( బాపట్ల - టిడిపి )
44. బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు ( బొబ్బిలి - టిడిపి )
45. చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కే. హేమలత ( చిత్తూరు - టిడిపి )
46. కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి ( కాకినాడ - జనసేన )
47. కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు ( కర్నూలు - టిడిపి )
48. మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ ( మచిలీపట్నం - బీజేపీ )
49. నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ( నెల్లూరు రూరల్ - టిడిపి )
50. రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - బోడ్డు వెంకటరమణ చౌదరి ( రాజానగరం - టిడిపి )
51. శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ ( శ్రీకాకుళం - జనసేన )
52. విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవెలప్మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్ ( విశాఖపట్నం ఈస్ట్ )
53. ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్ ( నంద్యాల టిడిపి )
54. ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - డి. రాకేష్ ( విజయవాడ వెస్ట్ - టిడిపి)
55 . ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన )
56. ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లి సుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన)
57. ఏపీ మాదిగ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి ( తాడికొండ - టిడిపి )
58. ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన )
59. ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్ ( అరకు వ్యాలీ - టిడిపి )

# కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ దేయం





## -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09. రిపబ్లిక్ న్యూస్** ):నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని సభ్యత నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కార్యకర్తల బాగే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఇందుకోసం జీవితా బీమాతో కూడిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని వెల్లడించారు. పార్టీ సభ్యత్వం కేవలం రూ.100. లేనని, ఈ సభ్యత్వంపై రూ.5 లక్షల వరకు బీమా సదుపాయం కల్పిస్తున్నారని తెలిపారు. ప్రమాదవశాత్తూ ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఇన్సూరెన్స్ తో పాటు మట్టి ఖర్చుల కోసం మరో రూ.10 వేలు ఇవ్వనున్నట్లు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త సభ్యత్వ నమోదు చేసుకోవాలని తెలియచేసారు. తెదేపా సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. సభ్యత్వ నమోదు ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించి కుటుంబ సభ్యులకు, బంధువులకు సభ్యత్వం చేయించాలని. భవిష్యత్ లో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా.. కచ్చితంగా సభ్యత్వ నమోదు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు . వైసీపీ ఐదేళ్లలో చేయని అభివృద్ధిని ఐదు నెలల్లోనే చేసి చూపాం మని రాష్ట్రవ్యాప్తంగా ఒక పక్క సంక్షేమం తో పాటు అభివృద్ధిలో కూటమి ప్రభుత్వం దూసుకెళ్తోందిని ఎన్ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సిపిఎం పోరాటం




**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 . రిపబ్లిక్ న్యూస్** ):సిపిఎం పార్టీ నంద్యాల మండలం మూడవ మండల మహా సభ నంద్యాల సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ రత్నమయ్య అధ్యక్షతన జరిగిన మహాసభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ నాగరాజు ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత అధిక ధరలు నిరుద్యోగం ఆకలి దారిద్రంలో భారతదేశ నూట ఐదవ స్థానంలో ఉందని ప్రజా సమస్యలను పక్కదారి పట్టించడానికి జమిలి ఎన్నికలు ప్రజల మధ్య చీలిక తేవడానికి మతం పేరుతో రాజ్యమేలుతున్నారని తెలిపారు.రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం మద్యంతో ప్రజలను బాగా తాగించి లాభాలు పొందడానికి ప్రయత్నిస్తున్నారని ఇసుక ఇప్పటికి అందని పరిస్థితి ఉందని సూపర్ సిక్స్ పథకాలు కోతలు పెట్టడానికి ప్రయత్నిస్తారని తెలిపారు.అనంతరం మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలు ఆందోళనలు ఉద్యమ నిర్మాణాన్ని నివేదిక ప్రవేశపెట్టారు అనంతరం భవిష్యత్ కర్తవ్యాలు రూపొందించడం జరిగింది ప్రభుత్వం వరి కోతలు ప్రారంభం అవుతున్నాయి .కాబట్టి మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, మండలంలో ఇళ్ల స్థలాలు లేని వాళ్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు పెన్షన్లు మంజూరు చేయాలని కొత్తగా నిర్మించిన కాలనీలకు రోడ్ల సౌకర్యం కల్పించాలని మహాసభ తీర్మానం చేయడం జరిగింది .సింగవరం ఈర్నపాడు భూ



సమస్యలపై ఆందోళన నిర్వహించాలని తీర్మానించారు పెట్టుబడి సహాయం రైతులకు అందించాలని తీర్మానించారు .ఈ మహాసభలో పార్టీ మండల కమిటీ నీ ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది నంద్యాల సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా వి. బాల వెంకట్ ను ఎన్నుకోవడం జరిగింది .కమిటీ సభ్యులుగా రత్నమయ్య రామయ్య, తిరుపతయ్య, నిర్మలమ్మ, వలి, యూసుఫ్, సాంసంన్, శ్రీనివాస గౌడ్, కృష్ణ, సునీత, జయన్న లను ఏకీభవంగా ఎన్నుకోవడం జరిగింది కార్యక్రమంలో పార్టీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఉండవల్లి శ్రీదేవి కి తగిన న్యాయం జరిగింది

## మదిరే టిడిపి లీడర్ వీరేష్



**ఆదోని ప్రతినిధి ,నవంబర్ 9 రిపబ్లిక్ న్యూస్** నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఆయంలో ఏపీ మాదిగ ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి కి తగిన న్యాయం జరిగిందని మదిరే టిడిపి లీడర్ వీరేష్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నామినేట్ పోస్టుల్లో ఏపీ మాదిగ వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనల్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా ఉండవల్లి శ్రీదేవి పేరు ప్రకటించడం పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ ఆయంలోనే మాల మాదిగలకు నిజమైన న్యాయం జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా రాబోయే కాలంలో కూడా మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు కు క్యాబినెట్ హోదా దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది.

# సీఎం మొదటి సంతకం మెగా డీఎస్సీ ఏమయింది-డివైఎఫ్ఐ




**ఎమ్మిగనూరు ప్రతినిధి , రిపబ్లిక్ న్యూస్** కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో గెలిచిన వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు సీఎం ఓదాలో మొదటి సంతకం మెగా డిఎస్సి పై పెట్టారు. డిసెంబర్ నెలలోపు డీఎస్సీ పరీక్షలు పూర్తి చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ జిల్లా కార్యాలయంలో నాయకులతో కలిసి విమర్శించారు. వెంటనే ఎలాంటి కాలయాపన చేయకుండా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని మరియు ఆన్లైన్ పరీక్ష వల్ల నార్మలైజేషన్ చేసినప్పటికీ సరిగా న్యాయం జరగడం లేదని అందుకే డీఎస్సీ పరీక్షను ఆఫ్లైన్లో నిర్వహించాలి లేదా జిల్లా అభ్యర్థులందరూ ఒకే పేపర్ పరీక్ష రాసే లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు డీఎస్సీ అభ్యర్థులు ఆందోళన చెందకండి అని చెబుతూనే మరోవైపు నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్సీ టీచర్ ఎన్నికలు, తరువాత గ్రాడ్యుయేట్ ఎన్నికలు ఇలా ఎన్నికల నోటిఫికేషన్ల కారణంగా చాలా సమయం పట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. కావున సీఎం పెట్టిన మొదటి సంతకానికి ప్రాధాన్యత ఉండాలి అంటే వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు ఎవరికి అన్యాయం జరగకుండా పారదర్శకంగా ఉండాలి అంటే జిల్లా మొత్తం ఒకటే పేపర్ పరీక్ష రాసే లాగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం కాలయాపన చేస్తే నిరుద్యోగులు 6 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న డీఎస్సీ నోటిఫికేషన్ రాకపోవడంతో నిరాశ నిస్పృహలతో ఉన్నారని కూటమి ప్రభుత్వానికి కూడా వ్యతిరేకమైన భావనలు యువతలో పెరుగుతాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, నగర అధ్యక్ష కార్యదర్శులు గౌతమ్, హుస్సేన్ బాషా జిల్లా నాయకులు అబ్దుల్లా, రంగప్ప, నాయకులు శివ సురేష్ లక్ష్మన్న భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా దూసుకుపోతున్న టిడిపి సభ్యత్వాల నమోదు.




**రిపబ్లిక్ న్యూస్ న్యూస్ /చాగలమర్రి న్యూస్ :**
చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ భాష తెలిపారు. శనివారం స్థానిక నాలుగవ ఎంపీటీసీ ఇంచార్జ్ నాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.4వ ఎంపీటీసీ ఇన్చార్జి జెట్టి నాగరాజు కులూరు రస్తా పరిధిలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముమ్మరంగా దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆదేశాలతో చాగలమరి పట్టణంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం పటిష్టంగా చేపట్టామన్నారు. ప్రతి తెలుగుదేశం నాయకులు , కార్యకర్త టిడిపి అభిమానులు తప్పనిసరిగా సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదుతో కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అలాంస గారి హనీఫ్ , రియాజ్ , టైలర్ ఖాదర్ , దాదా బీడి బాషా , టి.నరసింహ , జెట్టి సాయి , బారిక్ చామల్ బాషా , అజీమ్ , టీడీపీ నాయకులు , పార్టీ అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవ వ్యాసరచన పోటీలు

**నంద్యాల ప్రతినిధి. నవంబర్ 09 రిపబ్లిక్ న్యూస్** :స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సంయుక్త నిర్వహణలో శనివారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం- సందేశం" అన్న అంశంపై 90 నిమిషాలు కేటాయించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న 200 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.




ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, కళారాదన యువజన విభాగం అధ్యక్షులు పత్తి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మధుసూదన రావు,నిజాముద్దీన్ మాట్లాడుతూ తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ప్రథమ, ద్వితీయ,తృతీయ మరియు రెండు స్పెషల్ జ్యూరీ బహుమతులకు విజేతలను ఎంపిక చేసి 11వ తేదీ రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులుగా దేశ నాయకుల పుస్తకాలు, జ్ఞాపికలు,బహుమతి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మధుసూదన్ రావు నిజాముద్దీన్ స్పాన్సర్ చేసి సహకారం అందించారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి.

## ట్రాఫిక్ అవేర్ నెస్, కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం. కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ ఐపియస్ .






**కర్నూలు, నవంబర్ 9, రిపబ్లిక్ న్యూస్ ::** మైనర డ్రైవింగ్ చేసిన వారికి కౌన్సిలింగ్, లఘు చిత్రాల ద్వారా అవగాహన.

ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా మార్గదర్శకాలు, ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ అన్నారు. ఈ సంధర్భంగా శనివారం కర్నూలు కొత్తపేట దగ్గర ఉన్న ఆధునీకరించిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో ట్రాఫిక్ అవగాహన, కౌన్సిలింగ్ సెంటర్ ను జిల్లా ఎస్పీ ప్రారంభించారు.

ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ కర్నూలు లో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.

ప్రమాదాలను తగ్గించేందుకు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు ఆటో డ్రైవర్లు బాధ్యతాయుతమైన డ్రైవింగ్ చేయాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ఆటో డ్రైవర్లు తమ భద్రతకు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

ఆటో డ్రైవర్లందరూ తప్పనిసరిగా ఆటోల రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు.

డ్రైవర్లు నిర్లక్ష్యపు డ్రైవింగ్, డ్రైవింగ్‌లో మొబైల్ ఫోన్లు ఉపయోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్‌లోడింగ్ చేయడం వంటివి చేయకూడదన్నారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఆటోలను నిర్ణీత ప్రాంతాల్లో మాత్రమే పార్కింగ్ చేయాలన్నారు.

మైనర్లు వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయన్నారు. ఎవరైతే లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే మైనర్ల తల్లిదండ్రులను పిలిపించి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చేత ట్రాఫిక్ రూల్స్ గురించి లఘు చిత్రాల ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

కర్నూలు లో 5 వేలకు పైగా ఆటోలు ఉన్నాయన్నారు. ఎవరైనా ఒక వ్యక్తి ఆటో ఎక్కడానికి చేయి చాపడంతో ఆటో వాళ్ళు వెంటనే ముందు వెనక ఆలోచించకుండా ఆటోని అక్కడనే ఆపుతున్నారన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగుజేస్తూ, వెనుకవచ్చే వారికి ప్రమాదాలకు గురిచేయకూడదన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగనీయకుండా ఆటోలు నడపాలన్నారు.

ప్రతి ఆటోకు పోలీసు గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా ఉండాలన్నారు.

రోడ్డు ప్రమాదాలు, నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు.

ఎక్కడైనా అనుమానాస్పద కార్య కలాపాలు జరిగినా డయల్ 112 కు గాని, డయల్ 100 కు గాని పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , కర్నూలు పట్టణ సిఐలు రామయ్యానాయుడు, నాగరాజా రావు, మురళీధర్ రెడ్డి, మధుసూధన్ గౌడ్, పవన్ కుమార్ , ట్రాఫిక్ ఆర్ ఎస్సై హుస్సేన్ , ఆటో యూనియన్ సంఘాలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ గా మౌలానా ముస్తాక్ అహ్మద్




**నంద్యాల నవంబర్ 9 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ గా మైనార్టీ నాయకులు మూలాన ముస్తాక్ అహ్మద్ను నియమించారు. మౌలానా ముస్తాక్ అహ్మద్ టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షునిగా కొనసాగుతునాడు. నంద్యాలలో ముస్లిం మైనార్టీ నాయకునిగా సేవలు అందిస్తూ తెలుగుదేశం పార్టీకి గత ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేశాడు.

నంద్యాలలో మౌలానా ముస్తాక్ అహ్మద్ అభిమానుల సంబరాలు

పట్టణం గాంధీ చౌక్ నందు టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నిక చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్దుల్ రషీద్, సీనియర్ మైనార్టీ నాయకులు ఖాజా మౌలానా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని పాటిస్తూ అదేవిధంగా రాష్ట్రం నలుమూలల మైనార్టీల్లో వైసిపి ప్రభుత్వ సాగించిన రాక్షస పాలనను అలాగే మైనార్టీల మీద జరిగిన అనేక దాడులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ ప్రజల్లో తీసుకెళ్తూ ప్రతినిత్యం ప్రజల్లోనే ఉంటూ తెలుగుదేశం పార్టీ ని రాష్ట్రంలో అధికారంలో తెచ్చేవిధంగా తనవంతు కృషి చేసినందుకు రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తక్ అహమ్మద్ కు సముచితమైన స్థానాన్ని కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ,కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రంలో టీడీపీ నాయకులు ఇస్మాయిల్ సత్తార్ అబ్దుల్ హమీద్ , అబ్దుల్ రెహమాన్ మా భాష సత్తారు సద్దాం నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధులపై అక్రమ అరెస్టు తగవు.

## పోలీసులు టార్గెట్ చేయడం సరికాదు. మాజీ ఎమ్మెల్యే కాటసానిరాంభూపాల్రెడ్డి...





**నంద్యాల, నవంబర్ 9, రిపబ్లిక్ న్యూస్. ::** రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ సోషల్మీడియా ప్రతినిధులపైన పోలీసులు చేపడుతున్న

అక్రమ అరెస్టను నిరసిస్తూ రాష్ట్ర వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ సీఎంజగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో వైఎస్సార్సీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కలిసి జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేసే

కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మేరకు శనివారం నంద్యాల జిల్లా ఎస్పీ

కార్యాలయంలో ఏఎస్పీ యుగందర బాబుకు నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడుమాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్రెడ్డి అధ్యక్షతన మాజీ ఎంపీ పోచా

బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, గంగుల

బిజేంద్రారెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు సూర్యనారాయణరెడ్డి, శిల్పాభువనేశ్వరరెడ్డి,

యూనస్, రామలింగారెడ్డి, శివశంకర్ తదితర నాయకులు వనతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాజీఎమ్మెల్యే నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు కాటసాని

రాంభూపాల్రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్సీపీకి చెందిన సోషల్మీడియా ప్రతినిధులను అక్రమంగా అరెస్ట్ చేయడం అన్యాయం అన్నారు. అధికారపార్టీ, ప్రతిపక్షపార్టీ అన్న భేదం లేకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. కేవలం అధికార పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులపై చర్యలను తీసుకోకుండా వైఎస్సార్సీపీ సోషల్మీడియా ప్రతినిధులను అరెస్ట్ చేయడం

కక్షపూరిత చర్యగా తాము భావిస్తున్నామన్నారు. వ్యక్తిగత దూషణలు, ఆరోపణలు, కించపరిచే వ్యాక్యలు చేయడం ఎవ్వరికి తగవని అట్టివారిపై చట్టపరంగా చర్యలు

తీసుకోవాలని కోరారు. కేవలం వైఎస్సార్సీపీ సోషల్ మీడియా వారినే టార్గెట్చేయడం సరికాదన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు

నెరవేర్చకుండా డైవర్ట్ రాజకీయాలు చేయడం తగదన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవ వ్యాసరచన పోటీలు

## నిర్వహణ నందాల ఐఎంఏ, లయన్స్ క్లబ్‌లి 11వ తేదీ బహుమతి ప్రధానంలి




**నంద్యాల నవంబర్ 9 ( రిపబ్లిక్ న్యూస్):** స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినోత్సవం సందర్భంగా నవంబర్ 11 జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని, ఐఎంఏ నంద్యాల,లయన్స్ క్లబ్ నంద్యాల సంయుక్త నిర్వహణలో శనివారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు తెలుగు, ఆంగ్ల భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.

"మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవితం- సందేశం" అన్న అంశంపై 90 నిమిషాలు కేటాయించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

ఈ పోటీలో పాల్గొన్న 200 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ జి.రవికృష్ణ, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,లయన్స్ క్లబ్ నంద్యాల అధ్యక్షులు నిజాముద్దీన్, కోశాధికారి మామిళ్ల నాగరాజు, రామకృష్ణ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బయ్య, కళారాదన యువజన విభాగం అధ్యక్షులు పత్తి రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ ,డాక్టర్ మధుసూదన రావు,నిజాముద్దీన్ మాట్లాడుతూ తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ప్రధమ, ద్వితీయ,తృతీయ , రెండు స్పెషల్ జ్యూరీ బహుమతులకు విజేతలను ఎంపిక చేసి 11వ తేదీ రోటరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించే జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమంలో బహుమతులుగా దేశ నాయకుల పుస్తకాలు, జ్ఞాపికలు,బహుమతి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ మధుసూదన్ రావు నిజాముద్దీన్ స్పాన్సర్ చేసి సహకారం అందించారు.

# ప్రత్యేక ఓటర్ నమోదుకు 23 దరఖాస్తులు

**బండి ఆత్మకూరు,నవంబర్ 9, (రిపబ్లిక్ న్యూస్):-** బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా రెవెన్యూ అధికారులు శనివారం ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా తహసిల్దార్ ధోని ఆల్ఫ్రెడ్ మండలంలోని ఏ.కోడూరులో ఉన్న 183, 184,185 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.అక్కడ బూతు లెవెల్ ఆఫీసర్లతో ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమానికి 23 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో ఫామ్ సిక్స్ 14 ఫామ్ సెవెన్ రెండు ఫామ్ యెనిమిది 7 దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ తెలిపారు. ఆదివారం నిర్వహించబోయే ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని 18 సంవత్సరాల నిండిన యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్లు వీఆర్వో ఆదిశేషయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక అర్చకులు, వేదపండితులకే ఉద్యోగ, ఉపాధి కల్పించాలని సీఎం కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వినతి



**శ్రీశైలం, నవంబర్ 9, రిపబ్లిక్ న్యూస్. ::**

రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం తర్వాత రెండవ ఆధ్యాత్మిక ఆలయంగా విరాజిల్లుతూ, ప్రముఖ శైవక్షేత్రంగా, అష్టాదశ పీఠం, జ్యోతిర్లింగ క్షేత్రంగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీశైలం దేవస్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేద పండితులను మాత్రమే కొనసాగించి, తెలంగాణ, తమిళనాడు, కోస్తాంధ్ర అర్చకులు, వేద పండితులను బదిలీ చేయాలని, ఆ ఖాళీ స్థానంలో రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితుల తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి లకు శనివారం శ్రీశైలంలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నంద్యాల బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రతినిధులతో కలిసి వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని శ్రీశైలం దేవాలయ పరిధిలో మొత్తం 63 మంది అర్చకులు, వేద పండితులు ఉద్యోగం చేస్తుండగా, స్థానికేతరులు 42 మంది కాగా, స్థానిక రాయలసీమ రీజన్ కు చెందిన అర్చకులు, వేదపండితులు కేవలం 21 మంది మాత్రమే ఉద్యోగం చేస్తున్నారని ఆమె ముఖ్యమంత్రి కి వినతి పత్రం ద్వారా వివరించారు. తెలంగాణ ప్రాంతం నుంచి 19 మంది, తమిళనాడు నాడు ప్రాంతం నుంచి ఒకరు, కోస్తాంధ్ర ప్రాంతం నుంచి 16 మంది , స్థానిక రాయలసీమ ప్రాంతం నుంచి కేవలం 21 మంది ఇలా మొత్తం 63 అర్చకులు, వేద పండితులు శ్రీశైలం దేవస్థానంలో ఉద్యోగం చేస్తున్నారని వివరించారు. ఇతర ప్రాంతం వారి వల్ల స్థానిక రాయలసీమ రీజన్ అర్చకులు, వేద పండితులకు అన్యాయం జరుగుతుందని, శ్రీశైలం దేవస్థానంలో స్థానిక రాయలసీమ అర్చకులు, వేద పండితులకే ఉద్యోగం కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రాష్ట్ర దేవాధాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులను కోరారు.

# మహానందీశ్వరుణ్ణి దర్శించి సేవించుకున్న శివవిష్ణుబ్రహ్మ త్రిమూర్తి అఘోరి



**మహానంది నవంబర్ 9 రిపబ్లిక్ న్యూస్** గత కొద్ది రజులుగా రెండు తెలుగు రాష్ట్రాలలో శైవ క్షేత్రాలలో మహిళా అఘోరి హల్చల్ చేస్తుంది .శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో మహిళా అఘోరి ప్రత్యక్షమైంది పలు పుణ్యక్షేత్రాలలో మహిళా అఘోరి దిగంబరంగా దర్శనానికి రావడంతో అక్కడి ఆలయ అధికారులు అభ్యంతరం తెలిపారు. పోలీసులు అఘోరి కారును కూడా స్వాధీనం పరుచుకున్నట్లు తెలుస్తోంది మహానందిలో మాత్రం దుస్తులతో రావడంతో ఆలయ అధికారులు వేద పండితులు చందూరి రవిశంకర్ అవధాని అఘోరి వెంట ఉండి దర్శనం చేయించారు .భక్తులు అఘోరి ఆశీర్వాదాలు తీసుకుంటూ సెల్ఫీలు

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com